# Eenadu

## గ్రూపు-2 (1999) అభ్యర్థులకు 14 నుంచి ఇంటర్వ్యూలు

**ఈనాడు, అమరావతి:** సుప్రీంకోర్టు ఆదేశాల్ని అనుసరించి 1999 గ్రూపు-2 ప్రకటన (నోటిఫికేషన్)కు సంబంధించి 317 మంది అభ్యర్థులకు మౌఖిక పరీక్షల్ని అక్టోబరు 14 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవీఎస్టీ శాయి శనివారం తెలిపారు. ఒకే బోర్డు ద్వారా ఈ ఇంటర్వ్యూలు జరిగే అవకాశం ఉంది. అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో పెట్టనున్నారు.